క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరానికి స్పందన



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కరీంనగర్‌రూరల్‌: కరీంనగర్ మండలం మొగ్ధుంపూర్‌లో గురువారం వికాస తరంగిణి ఆధ్వర్యంలో చల్మెడ ఆనందరావు ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేషస్పందన లభించింది. సర్పంచ్ జక్కం నర్సయ్యకు వైద్యులు బీపీ, షుగర్ వైద్య పరీక్షలను చేసి శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు 200 మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సల్మాన్‌తో పాటు పలువురు వార్డుసభ్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు,

వృద్ధులకు రగ్గులు పంపిణీ



కరీంనగర్‌రూరల్‌:రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల దివంగత మల్లయ్య స్మారకార్థం గురువారం కరీంనగర్‌లోని ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల వసతిగృహంలో జగన్ మిత్ర మండలి ఆధ్వర్యంలో 60 మందికి రగ్గులు పంపిణీ చేశారు. మండలి సభ్యులు చెట్టి జగన్‌పటేల్, కోరుకంటి యుగేందర్, మహేశ్, తోట శ్రీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభు ప్రసంద్ నూతన భవనం ప్రారంభం

సప్తగిరికాలనీ(కరీంనగర్): కరీంనగర్‌లోని సీతా రాంపూర్‌లో బ్రహ్మకుమారీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ప్రభు ప్రసంద్ భవనాన్ని గురువారం మేయర్ సునీల్ రావు ప్రారంభించారు. బ్రహ్మకుమారీలతో కలిసి నూతన గృహ ప్రవేశం చేసి ధ్వజారోహణ జెండాను ఎగురవేశారు. అనంతరం ధ్యాన మందిరంతో పాటు ప్రార్థన మందిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు భూమాగౌడ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

విద్యానగర్(కరీంనగర్): రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకం వృత్తి దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్నయాదవ్‌కు యాదవ రత్న అవార్డు వచ్చిన సందర్భంగా గురువారం కరీంనగర్‌లోని యాదవ సంఘం భవనంలో యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బండి మల్లయ్యయాదవ్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి జంగ కొమురయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పాశం తిరుపతి, నాయకులు గుండవేని ప్రవీణ్ కుమార్, రాజేశ్ పాల్గొన్నారు.

ఉద్యోగానికి ఎంపిక



నితీషాను అభినందిస్తున్న రవీందర్‌రెడ్డి

కొత్తపల్లి: విప్రో సంస్థ జాతీయ స్థాయిలో ఇటీవల నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రాంకు కరీంనగర్‌లోని అక్షయ డిగ్రీ కళాశాల విద్యార్థిని మర్రి నితీషా ఎంపికై నట్లు అల్ఫోర్స్, అక్షయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి తెలిపారు. విప్రో సంస్థలో స్కాలర్ ట్రైనీ ఉద్యోగంతో పాటు ఉన్నత విద్యాభ్యాసానికి స్కాలర్‌షిప్‌ని గెలుచుకున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన నితీషాను గురువారం పుష్పగుచ్ఛంతో అభినందించారు. ప్రిన్సిపాల్ జి.శైలజ, టీపీవో సంతోశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందకు నివాళి









నివాళి అర్పిస్తున్న మేయర్ సునీల్‌రావు, కమిషనర్ సేవా ఇస్లావత్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రాజు



పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు



నివాళి అర్పిస్తున్న అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి

కరీంనగర్‌తో పాటు కరీంనగర్‌రూరల్, కొత్తపల్లి మండలాల్లో గురువారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివేకానందుడి విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశ ఔన్నత్యాన్ని, యువ శక్తి బలాన్ని ప్రపంచానికి తెలియచేసిన మహా నాయకుడు, స్ఫూర్తి ప్రదాత వివేకానంద అని కొనియాడారు. యువత వివేకానందుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో ముందుకు సాగాలని అన్నారు.

– కరీంనగర్/కరీంనగర్‌టౌన్/కొత్తపల్లి/కరీంనగర్‌రూరల్/విద్యానగర్



విట్స్ కళాశాలలో..



వేడుకల్లో పాల్గొన్న పొన్నం అనిల్, చల్ల హరిశంకర్



నివాళులర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు



నివాళి అర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు



బొమ్మకల్‌లో..

రిటైర్డ్ ఉద్యోగికి సన్మానం



మైసయ్య దంపతులను సన్మానిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది

కరీంనగర్‌టౌన్: జిల్లా ప్రభుత్వ ప్రధానాసుపత్రిలో ఎంఎన్‌వోగా పనిచేస్తూ ఇటీవల రిటైర్డ్ అయిన మైసయ్య దంపతులను గురువారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రత్నమాల, ఇన్‌చార్జి ఆర్‌ఎంవో డాక్టర్ నవీన, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పవర్‌కట్ ప్రాంతాలు

కొత్తపల్లి: కరీంనగర్‌లో కేబుల్ బ్రిడ్జి పనులు కొనసాగుతున్నందున శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు 33/11 కేవీ భగత్‌నగర్, ఉజ్వలపార్కు, పద్మనగర్, సప్తగిరికాలనీ, వాటర్‌గ్రిడ్ సబ్‌స్టేషన్ల పరిధిలోని ప్రాంతాలతో పాటు 11 కేవీ ఎల్లమ్మ బ్రిడ్జి ఫీడర్ పరిధిలోని ఆటోనగర్, కోతిరాంపూర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్–2, 1 ఏడీఈలు ఎం.సుధీర్ కుమార్, ఎస్.నరేందర్ తెలిపారు.

పండుగ పూట.. జర జాగ్రత్త

- సంక్రాంతికి గ్రామాల బాటపడుతున్న ప్రజలు
- నగరంలో తాళం వేసి ఉన్న ఇళ్లపై దొంగల కన్ను
- జాగ్రత్తగా ఉండాలంటున్న పోలీసులు
- బ్లూకోల్ట్స్, పెట్రోకార్ బృందాల నిఘా



తాళం వేసి ఉన్న ఇళ్లపైనే కన్ను..

కరీంనగర్‌క్రైం: సంక్రాంతి పండుగ సెలవులు రావడంతో నగరంలో నివసిస్తున్న చాలా మంది తమ సొంత గ్రామాలకు పయనమవుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి నగరంలోని కిరాయి ఇళ్లలో ఉంటూ ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకుంటున్నవారు. సొంత ఇళ్లు కట్టుకున్న వారు కూడా సంక్రాంతి, దసరా వంటి పెద్ద పెద్ద పండుగలకు తమ ప్రాంతాలకు తరలివెళ్తుంటారు. దీంతో నగరంలో నివసిస్తున్న ప్రజలు ఇళ్లకు తాళం వేసి వెళ్తుతుండటంతో దొంగతనాలు జరిగే అవశాలుంటాయని జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

కరీంనగర్ కార్పొరేషన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో కలుపుకొని 3.80 లక్షల మంది జనాభా నివాసముంటున్నారు. ఇందులో సుమారు 1.40 లక్షల మందికిపైగా ప్రజలు సంక్రాంతి పండక్కి తమ ఇళ్లకు తాళాలు వేసి స్వగ్రామాలకు పయనమవుతుంటారు. ఇదే అదునుగా పండుగ పూట ఖాళీ ఇళ్లపై కన్నేసి దొంగతనాలు చేయాలని దొంగలు ప్రయత్నాలు చేస్తుంటారు. నగరంలోని పలు ఏరియాల్లో వరుసగా ఖాళీగా ఉన్న ఇల్లను టార్గెట్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచినలు చేస్తున్నారు.

జాగ్రత్త అవసరమంటున్న పోలీసులు

ప్రతీ పండుగకు వెళ్లే వారి ఇళ్లకు కన్నం వేసి విలువైన వస్తువులు, నగదు ఎత్తుకెళ్లడం చూస్తూనే ఉంటాం. పండుగ సందర్భంగా గ్రామాలకు వెళ్లినప్పుడు నగలు, నగదు వెంట తీసుకొని వెళ్లాలని పోలీసులు చెబుతున్నారు. సీసీ కెమెరాలు అమర్చుకుంటే మంచిదని పలువురు ఇప్పటికే సీసీ కెమెరాలు అమర్చుకున్నారు. ఇదిలా ఉండగా ప్రధాన రోడ్లు, దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఉండగా నగరంలోని 30 వేల ఇళ్లకు సీసీ కెమెరాలు అమర్చుకున్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా నగరంలో ఇప్పటి వరకు 4 వేల సీసీ కెమెరాలు అమర్చారు. పండుగకు తరలివేళ్లే వారు ఇంటికి తాళం వేసుకొని పక్కింటి వారికి చెప్పి వెళ్లడంతో పాటు విలువైన వస్తువులు ఇంట్లో ఉంచకూడదని పోలీసులు సూచిస్తున్నారు. పండుగ సందర్భంగా బ్లూకోల్ట్స్, పెట్రోకార్ బృందాలు గంటగంటలకు గస్తీ తిరుగుతూ దొంగలపై నిఘా పెడుతున్నారు.

ఆధ్యాత్మికం



గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణం

ధనుర్మాసం పురస్కరించుకొని నగరంలోని 33వ డివిజన్ హరిహర అయ్యప్పక్షేత్రంలో గురువారం గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. మేయర్ సునీల్‌రావు-అపర్ణ దంపతులు కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. లోక కల్యాణార్థం ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఏటా గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయ్యప్పస్వాములు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

- సప్తగిరికాలనీ(కరీంనగర్)

కంటి వెలుగుపై విస్తృత ప్రచారం చేపట్టాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజు

కొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేసి అత్యధిక సంఖ్యలో ప్రజలు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు అన్నారు. కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు సన్నాహక సమావేశంలో మాట్లాడారు. 100 రోజుల కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కంటి వెలుగు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం జరిగేలా చూడాలని తెలిపారు. వార్డు కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది ముందుకెళ్తూ కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకొనేలా అవగాహన కల్పించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.వేణుమాధవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైద్యాధికారి వంశీకృష్ణ, కౌన్సిలర్లు వాసాల రమేశ్, జేరిపోతుల మొండయ్య, జేరిపోతుల అంజలి, మానుపాటి వేణుగోపాల్, గున్నాల విజయ, నజియా, గండు రాంబాబు, సత్యనారాయణరెడ్డి, వేముల కవిత, కోఆప్షన్ సభ్యులు ఫక్రుద్దీన్, మమత, షహనాజ్, ప్రభాకర్, మున్సిపల్ అధికారులు, మున్సిపల్, మెప్మా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రంగోత్సవ్ సెలబ్రేషన్స్‌లో ప్రతిభ



సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు

కరీంనగర్: ఆర్గనైజేషన్ ఫర్ నేషనల్ లెవల్ ఆర్ట్ కాంపిటిషన్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన ×రంగోత్సవ్ సెలబ్రేషన్స్‌<లో ధన్గర్‌వాడీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పోటీల్లో పాఠశాల నుంచి 180 మంది విద్యార్థులు వివిధ కేటగిరీల్లో పాల్గొనగా 17 మంది ఇంటర్నేషనల్ పోటీకి ఎంపికయ్యారు. ఒకరికి ట్రోఫీ, గోల్డ్‌మెడల్, సర్టిఫికెట్, 10 మందికి గోల్డ్‌మెడల్ సర్టిఫికెట్, 5 మందికి సిల్వర్ మెడల్, సర్టిఫికెట్, మిగతా 163 మంది విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించిన డ్రాయింగ్ టీచర్ జి.వెంకటేశంను శాలువా, సర్టిఫికెట్‌తో సత్కరించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు కె.త్రివేణి, ఉపాధ్యాయులు టి.వెంకటప్రసాద్, టి.పవన్‌కుమార్, ఆర్.సవేర, రాధిక, లత, రేఖాశ్రీ, సంజీవయ్య, శ్రీనివాస్, మోహన్, బాలయ్య, మల్లేశం, గోవిందరావు, జెస్సిజాన్, వెంకన్న, గుప్తా, వెంకటేశం, అయోధ్య, శంకరమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో సంక్రాంతి వేడుకలు



సాయి మానేరులో..



భగవతి స్కూల్‌లో..



బ్లూ బెల్స్ స్కూల్‌లో..



వాణినికేతన్‌లో..



కోర పాఠశాలలో..



అచీవర్స్‌లో..

కరీంనగర్‌లోని పలు విద్యాసంస్థల్లో గురువారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులతో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఏర్పాటు చేసిన భోగి మంటలు కనువిందు చేశాయి. పలువురు విద్యార్థుల వేషధారణలు, నృత్యాలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలు, గాలిపటాల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. వేడుకల్లో విద్యాసంస్థల బాధ్యులు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

– కరీంనగర్/విద్యానగర్/సప్తగిరికాలనీ/కరీంనగర్‌రూరల్



కాకతీయ ఒలింపియాడ్ పాఠశాలలో..



సెయింట్ పాల్స్ స్కూల్‌లో..



విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో..

చిత్ర కథ



చెర్లభూత్కూర్‌లోని పత్తి ఏరని చేను

కూలీల కొరతతో చేన్లలోనే పత్తి

సిరులు కురిపిస్తుందని ఆశపడి పత్తిపంటను సాగు చేసిన రైతాంగానికి చివరకు కన్నీళ్లే దిక్కవుతున్నాయి. అధిక వర్షాలతో తెగుళ్లు ఆశించడంతో దిగుబడి తగ్గిపోయిందని బాధపడుతున్న రైతాంగానికి ధరలు తగ్గడం ఆందోళనకు గురిచేస్తోంది. కరీంనగర్ మండలంలో గత వానాకాలం సీజన్‌లో 1942 ఎకరాల్లో పత్తిపంటను సాగు చేశారు. పత్తి ఏరే దశలో యాసంగి సీజన్ వరినాట్లు ఊపందుకోవడంతో కూలీలకు కొరత ఏర్పడింది. వరినార్లు ముదురుపోతాయనే ఉద్దేశ్యంతో రైతులందరూ ముందుగా నాట్లేసేందుకు ప్రాధాన్యతనిస్తున్నారు. ఒక్కో కూలీకి రోజుకు రూ.450 నుంచి రూ.500 వరకు చెల్లించేందుకు రైతులు ముందుకు రాకపోవడంతో పత్తి పగిలి చేన్లలోనే ఉంది.

– కరీంనగర్‌రూరల్

అటెన్షన్ ప్లీజ్



పొంచి ఉన్న ప్రమాదం

స్మార్ట్‌సిటీలో భాగంగా కరీంనగర్‌లోని కోతిరాంపూర్ వద్ద డ్రైయినేజీ పనులు జరుగుతున్నాయి. డ్రైయినేజీ నిర్మాణం కోసం తవ్వడంతో అందులో ఉన్న విద్యుత్ స్తంభం చెట్టుపైకి ఒరిగింది. దానికి విద్యుత్ సరఫరా ఉండడంతో చుట్టు ప్రక్కల ఉన్న దుకాణా యజమానులు భయాందోళనకు గురవుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, కరీంనగర్

ప్రశ్నించాల్సిన అధికారి :
సుధీర్‌కుమార్, ఏడీఈ
సెల్ నంబర్ : 89851 44460

నేడు పుస్తకావిష్కరణ

కరీంనగర్ కల్చరల్: పద్యకవితా సదస్సు ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్‌లోని వైశ్యభవన్‌లో రామక రామశర్మ రాసిన భక్తిశతక మందార మకరందాలు ద్వితీయ ముద్రణ, ఉపాధ్యాయుడు, పద్యకవి డాక్టర్ శేషం వేణుగోపాలశర్మ ఎంఫిల్ పరిశోధనా గ్రంథం రామశర్మ రచనలు–పరిశీలన పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు అధ్యక్షుడు రామక విఠల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.